TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 153 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ ఆదివారం.28.12.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## అత్యాధునిక టెక్నాలజీతో మెరుగైన సేవలు



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: నేర నియంత్రణలో అత్యాధునిక టెక్నాలజీతో మెరుగైన ఫలితాలు సాధించామని, గతేడాదితో పోల్చితే ఈ ఏడాది 15శాతం నేరాలు తగ్గాయని హైదరాబాద్ సీపీ విసి.సజ్జనార్ తెలిపారు. గతేడాదితో పోల్చితే మహిళలు, చిన్నారులపై మాత్రం నేరాలు పెరిగాయన్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఐసీసీసీలో శనివారం విలేకరుల సమావేశంలో 2025 వార్షిక నేర నివేదికను సీపీ విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలు, నకిలీ వస్తువులు, విత్తనాల నియంత్రణపై డీసీపీ స్థాయి అధికారి పర్యవేక్షణలో ప్రత్యేక టీమ్స్‌ను ఏర్పాటు చేస్తామన్నారు.

రానున్న రోజుల్లో నార్కొటిక్ టీమ్స్‌ను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. దేశంలోనే తెలంగాణ పోలీసులు నెంబర్‌వన్ స్థాయిలో ఉన్నారని, గతంతో పోలిస్తే నగరంలో లా అండ్ ఆర్డర్ బాగుందని, క్రైమ్‌రేట్ అదుపులో ఉందని తెలిపారు. నగర పోలీసులు ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని, ఏ ఆపద వచ్చినా డయల్ 100కు ఫోన్ చేయాలని కోరారు. అత్యాశకుపోయి నగరవాసులు సైబర్ నేరాలలో చిక్కుకుంటున్నారని, వాటిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. నగర వ్యాప్తంగా 5లక్షల 20 వేల సీసీ కెమెరాలను వినియోగిస్తున్నామన్నారు.

### మహిళలపట్ల పెరిగిన నేరాలు

ఈ ఏడాది మహిళలపై (జరిగిన దాడులు, లైంగిక వేధింపులతోపాటు ఇతర నేరాలు) 6 శాతం నేరాలు పెరిగాయని సీపీ తెలిపారు. గతేడాది 2,482 వరకు కేసులు నమోదైతే, ఈ ఏడాది 2,625 కేసులు నమోదయ్యాయన్నారు. చిన్నారులపై సైతం (నేరాలు) దాడులు పెరిగాయన్నారు. ఈ క్రమంలో 7శాతం పోక్సో కేసులు అధికమయ్యాయన్నారు. చిన్నారులపై దాడులు, ఇతర నేరాలకు పాల్పడిన వారిపై 2024లో 449కేసులు నమోదైతే, ఈ ఏడాది 568కేసులు నమోదయ్యాయన్నారు. గతేడాది మహిళలపై లైంగికదాడి కేసులు 484 నమోదైతే ఈ ఏడాది 405 నమోదయ్యాయన్నారు.

వీటితోపాటు 7 శాతం దోపిడీలు పెరిగాయని తెలిపారు. కిడ్నాప్ కేసులు 2024లో 324 నమోదైతే, 2025లో 166కేసులు నమోదయ్యాయన్నారు. ప్రాపర్టీ వివాదాల కేసులు 61శాతం పెరిగాయన్నారు. నేరస్థులకు శిక్షలు పడిన కేసుల సంఖ్య 68శాతం పెరిగిందన్నారు. రోడ్డు ప్రమాదాలు సంఖ్య 3,058 నుంచి 2,678 తగ్గాయన్నారు. సైబర్ క్రైమ్ నేరాలు గతేడాదితో పోలిస్తే 8శాతం తగ్గాయన్నారు. హత్య కేసులు తగ్గాయన్నారు. డ్రగ్స్ కేసులు పెరిగాయన్నారు. డ్రగ్స్, గేమింగ్ యాప్‌లపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రగ్స్ కేసులకు సంబంధించి గతేడాదితో పోలిస్తే కేసులు పెరిగాయని, ఈ వ్యవహారంలో ఈ ఏడాది 368 కేసులు నమోదుకాగా, 2,690 మంది నిందితులను అరెస్టు చేసినట్టు తెలిపారు.

### న్యూ ఇయర్ వేడుకల్లో జాగ్రత్త

న్యూ ఇయర్ వేడుకల్లో జాగ్రత్తలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపొద్దని సీపీ సూచించారు. మైనర్లకు వాహనాలిస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నగరంలో ట్రాఫిక్ సమస్యలను తీర్చేందుకు ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. నగర వాసులు సాధ్యమైనంత మేరకు ప్రజారావాణను ఉపయోగించాలని కోరారు.

### సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో చార్జిషీట్

సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో చార్జిషీట్ దాఖలు చేసినట్టు నగర సీపీ ఒక ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. 'పుష్ప-2' సినిమా ప్రీమియర్ షో సందర్భంగా హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట కేసులో చిక్కడపల్లి పోలీసులు చార్జిషీట్ దాఖలు చేశారని తెలిపారు. ఇందులో సినీ హీరో అల్లు అర్జున్‌తోపాటు 23 మందిపై అభియోగాలు మోపుతూ దాదాపు 100పేజీల చార్జిషీట్‌ను నాంపల్లి కోర్టులో నివేదిక సమర్పించామన్నారు. అల్లు అర్జున్ ఏ-11గా ఉన్నారన్నారు. ఈ ఘటనలో మహిళ రేవతి(35)ప్రాణం కోల్పోగా, ఆమె కుమారుడు తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే.

## పింఛన్ పైసలతో ఢిల్లీకి మూటలు



మహబూబాబాద్ :అమృత్ తెలంగాణ: "రాష్ట్రంలో రైతులకు రెండు సార్లు రైతుబంధు ఎగ్గొట్టిన దొంగ సీఎం రేవంత్ రెడ్డి.. మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారు. పేదలకు పెంచి ఇవ్వాల్సిన పింఛన్ డబ్బులను ఢిల్లీకి మూటలు కట్టి పంపిస్తున్నారు" అని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. శనివారం మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ సర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాలోతు కవిత అధ్యక్షతన జరిగిన సమావేశంలో కేటీఆర్ ప్రసంగించారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుతంత్రాలు చేసినా బీఆర్ఎస్ సర్పంచ్‌లు 1500 మంది గెలిచారన్నారు. బీఆర్ఎస్ సర్పంచ్‌లకు నిధులు ఇవ్వబోమని ఎమ్మెల్యేలు బెదిరిస్తున్నారని.. కానీ రాజ్యాంగం, ఫైనాన్స్ కమిషన్ నిబంధన ప్రకారం కేంద్రం ఇచ్చే ప్రతి రూపాయికీ 85 పైసలు నేరుగా సర్పంచ్‌ల ఖాతాల్లో పడతాయని చెప్పారు. ఏ గొట్టంగాడూ నిధులు ఆపలేడని, సర్పంచ్‌లు మరింత స్ఫూర్తితో గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని సూచించారు.

"సర్పంచ్ ఎన్నికలు క్వార్టర్ ఫైనల్ మాత్రమే.. ముందు మున్సిపల్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు సెమీఫైనల్.. 2028లో ఫైనల్ ఎన్నికలు ఉన్నాయి.. కేసీఆర్‌ను తిరిగి సీఎం చేయడమే లక్ష్యం" అని కేటీఆర్ అన్నారు. రేవంత్‌రెడ్డికి ఒకటే భాష వచ్చు అని తనకు నాలుగు భాషలు వచ్చు అని, తాను నాలుగు భాషల్లో తిట్టగలనని, కానీ.. తనకు సంస్కారం అడ్డొస్తుందని అన్నారు. కేసీఆర్ రైతులు అడగకుండా.. దరఖాస్తు చేయకుండా 11సార్లు రూ.73 వేల కోట్ల రైతుబంధు నిధులు జమ చేశారని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ వచ్చాక రెండుసార్లు ఎగ్గొట్టారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో కౌలు రైతులకు రైతుబంధు ఇస్తానని, అత్తకు రూ.4వేల పింఛన్, కోడలుకు రూ.2500 ఆత్మీయ భరోసా ఇస్తానని, కల్యాణ లక్ష్మిలో తులం బంగారం ఇస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.

కానీ, రేవంత్ తులం బంగారం ఇచ్చే టైపు కాదని, మెడలో ఉన్న పుస్తెలతాడు ఎత్తుకుపోయే టైపు అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్రావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు డిఎస్ రెడ్యా నాయక్, శంకర్ నాయక్, హరిప్రియ నాయక్, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు సత్యవతి రాథోడ్, కెఎస్ఎన్.రెడ్డి, యాళ్ల మురళీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## పెను విపత్తు సృష్టించిన రుతుపవనాలు



న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: ఈ ఏడాది ప్రపంచ దేశాలను కుదిపేసిన అత్యంత ఖరీదైన, ప్రభావవంతమైన వాతావరణ విపత్తులలో భారత్‌పై ప్రభావం చూపిన రుతుపవనాలు కూడా ఉన్నాయి. లండన్‌లో శనివారం అర్ధరాత్రి ప్రచురితమైన ఓ అంతర్జాతీయ నివేదిక ఈ విషయాన్ని తెలియజేసింది. 'కౌంటింగ్ ది కాస్ట్ 2025' పేరిట క్రిస్టియన్ ఎయిడ్ సంస్థ రూపొందించిన నూతన నివేదిక ప్రకారం వడగాల్పులు, అడవుల్లో కార్చిచ్చులు, కరువులు, తుపానుల కారణంగా సంభవించిన అత్యంత ప్రభావవంతమైన పది విపత్తులు ప్రపంచానికి ఏకంగా 120 బిలియన్ డాలర్లకు పైగా నష్టాన్ని కలిగించాయి. ఆర్థిక నష్టాల ఆధారంగా చూస్తే భారత్‌తో పాటు పాకిస్తాన్ ఐదో స్థానంలో ఉంది.

### ఏ ఖండంలో చూసినా విధ్వంసమే

మన దేశంలో రుతుపవనాల ప్రభావం మేలోనే మొదలైంది. సెప్టెంబర్ నాటికి దేశంలో సగటు కంటే ఎనిమిది శాతం అధికంగా వర్షపాతం నమోదైంది. 2,227 వరదలు, భారీ వర్షపాత ఘటనలు నమోదయ్యాయి. వాతావరణ మార్పుల కారణంగా పెరుగుతున్న వ్యయంతో పాటు శిలాజ ఇంధన కంపెనీలు సంక్షోభంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ప్రపంచంలోని నిరుపేద దేశాలలో నష్టం అధికంగా ఉంది. వాతావరణ సంక్షోభం కారణంగా ప్రభావితమైన అత్యంత ఖరీదైన పది ఘటనలలో ఒక్కోటి బిలియన్ డాలర్లకు పైగానే నష్టం మిగిల్చింది. ఈ ఏడాది ఏ ఖండం కూడా విధ్వంసక విపత్తు నుంచి తప్పించుకోలేకపోయింది.

### అపార నష్టం మిగిలింది

కాలిఫోర్నియాలో ఎత్తయిన కొండల వరుసలు, ఈటన్ కార్చిచ్చులు అధిక నష్టాన్ని (60 బిలియన్ డాలర్లు) కలిగించాయని నివేదిక తెలిపింది. జూన్-సెప్టెంబర్ మధ్యకాలంలో భారత్, పాకిస్తాన్‌లోని సంభవించిన అధిక వర్షాలు, వరదలు, కొండచరియలు విరిగిపడడం వంటి ఘటనల కారణంగా 5.6 బిలియన్ డాలర్ల నష్టం చేకూరింది. ఈ కాలంలో రెండు దేశాలలో రుతుపవనాలు చురుకుగా కదులుతూ భారీ వర్షాలు కురిపించాయి. ప్రారంభంలోనే కుండపోత వానలు పడ్డాయి. ముఖ్యంగా పర్వత ప్రాంతాలలో ఆకస్మిక వరదలు సంభవించాయి. కొండచరియలు విరిగిపడ్డాయి. అనేక చోట్ల నదులు ఉప్పొంగాయి. వ్యవసాయ భూములు నీట మునిగాయి. హిమానీనదాలు కరిగిపోయి వరదలు తీవ్రమయ్యాయి. వేలాది ప్రాంతాలు నీటిలో మునిగిపోయాయి.

### సీఎస్ఈ అంచనా ప్రకారం

ఈ ఏడాది మన దేశంలో సంభవించిన విపత్తులపై సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సీఎస్ఈ) వేసిన అంచనా ప్రకారం%ె%తొలి తొమ్మిది నెలల కాలంలో 99 శాతం రోజులు దేశం తీవ్రమైన వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంది. వేడి, చలిగాలులు, మెరుపులు, తుఫానులు, భారీ వర్షాలు, వరదలు, కొండచరియలు విరిగిపడడం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. 4,064 మంది చనిపోయారు. 9.47 మిలియన్ హెక్టార్ల పంట నష్టం జరిగింది. సుమారు లక్ష నివాస గృహాలు దెబ్బతిన్నాయి. అరవై వేల వరకూ జంతువులు చనిపోయాయి. ఈ ఏడాది మొత్తం 122 రుతుపవన దినాలలోనూ భారత్‌లో తీవ్రమైన వాతావరణ పరిస్థితులే నెలకొన్నాయి.

### భవిష్యత్‌పై ఏమీ చెప్పలేం

అత్యంత ఖరీదైన ఆరు విపత్తులలో నాలుగు ఆసియాలోనే సంభవించాయని నివేదిక తెలియజేసింది. భారత్, పాకిస్తాన్‌లో సంభవించిన వరదల కారణంగా 1,860 మంది ప్రాణాలు కోల్పోయారు. బీమా నష్టాల ఆధారంగానే అనేక అంచనాలు రూపొందించామని, వాస్తవానికి ఆర్థిక నష్టం మరింత అధికంగా ఉంటుందని నివేదిక చెప్పింది. విపత్తులు సహజంగా వచ్చి పడినవి కావని, శిలాజ ఇంధనాల విస్తరణ, రాజకీయ అలసత్వం వాటికి కారణమని నిపుణుడొకరు వ్యాఖ్యానించారు. పేదలే ఎక్కువగా ప్రభావితులయ్యారని, శిలాజ ఇంధనాల నుంచి పరివర్తన చెందకపోతే భవిష్యత్తులో ఏం జరుగుతుందో కూడా చెప్పలేమని క్రిస్టియన్ ఎయిడ్ సీఈఓ పాట్రిక్ వాట్ హెచ్చరించారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది డైవర్షన్, కరప్షన్ పాలన: కవిత



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారినా డిండి ప్రాజెక్టుకు సంబంధించిఇంకా సర్వేలే జరుగుతున్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. నాగర్ కర్నూలు జిల్లాలో 'జనం బాట' కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది డైవర్షన్, కరప్షన్ పాలన అని ఆరోపించారు. మెడికల్ కళాశాల కోసం 40 ఎకరాల భూమిని దళితుల నుంచి బలవంతంగా లాక్కున్నారని ఆమె ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో కాంట్రాక్టర్లకు అడ్వాన్స్‌డ్ కల్చర్‌ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకువచ్చారని ఆమె అన్నారు. దుందుభి నదిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు పోటీపోటీగా ఇసుక దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. అభివృద్ధిఫలాలు అందరికీ సమానంగా అందాలని ఆమె అభిప్రాయపడ్డారు. తాను సామాజిక తెలంగాణకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టును పరుగులు పెట్టించారని అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును ఎందుకు పట్టించుకోలేదని కాంగ్రెస్ సర్కారును ప్రశ్నించారు.


## పాలమూరు ప్రాజెక్టులను పూర్తి చేయాలి



మహబూబ్‌నగర్. అమృత్ తెలంగాణ: గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరు ప్రాజెక్టులపై వివక్ష చూపుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షులు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలన డైవర్షన్ కరప్షన్ అన్న రీతిలో కొనసాగుతున్నదని ఆరోపించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో హిమాలయ కన్వెన్షన్ హాల్లో శనివారం మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. పాలమూరు ప్రాజెక్టులు పూర్తి కావాలంటే ఈ ప్రాంత ప్రజలు తెలంగాణ ఉద్యమ స్థాయిలో కదలాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో గద్వాల -మార్చాల రైల్వే లైన్ ఏర్పాటుకు నోచుకోలేదని స్వరాష్ట్రంలోనైనా కల నెరవేరుతుందేమోనని కలలు కన్నామన్నారు. రాష్ట్రం వచ్చి 12 సంవత్సరాలు కావస్తున్న రైల్వే లైన్ పూర్తి కాకపోవడం ఆందోళన కలిగించే విషయం అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 34శాతం అటవీ ప్రాంతం ఉందని, 25 లక్షల ఎకరాల సాగుభూమి ఉన్నా 6,500 ఎకరాలు మాత్రమే సాగునీరు పారడం పాలకుల వైఫల్యాలకు నిదర్శన మని విమర్శించారు. రేవంత్ గురువు వరద నీటిని వాడుకోవాలని ప్రాజెక్టులు కట్టి తెలంగాణకు తీరని అన్యాయం చేస్తున్నారని అన్నారు. శ్రీశైలం ఉమ్మడి ప్రాజెక్టు నుంచి కాకుండా జూరాలకు సమాంతరంగా రిజర్వాయర్ నిర్మించి సాగు నీటిని సరఫరా చేయాలని కోరారు. గత ప్రభుత్వంలో ఇరిగేషన్ శాఖ మంత్రిగా పనిచేసిన హరీశ్‌రావు నిర్వాకం వల్ల కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో మూడు పంపులే పని చేస్తున్నాయని విమర్శించారు. కర్నాటక, ఆంధ్రప్రదేశ్ జలదోపిడీ చేస్తుంటే సీఎం రేవంత్‌రెడ్డి గుడ్లు అప్పగించి చూడటం సరికాదన్నారు.

## గతంలోలాగే డెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు

ఖమ్మం :అమృత్ తెలంగాణ: డెస్క్ జర్నలిస్టులకు గతంలో లాగే అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చేలా చూస్తామని రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. డెస్క్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ (డీజేఎఫ్‌టీ) ఖమ్మం జిల్లా అడ్‌హక్ కమిటీ సభ్యులు, టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు సంయుక్తంగా శనివారం మహబూబాబాద్‌లో మంత్రికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా డెస్క్ జర్నలిస్టుల అక్రిడిటేషన్, ఇతర సమస్యలను డీజేఎఫ్‌టీ నేతలతో కలిసి టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖదీర్, కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు సాగర్ దువ్వా, స్టేట్ కౌన్సిల్ సభ్యులు నాగేందర్‌రెడ్డి వివరించారు. డెస్క్ జర్నలిస్టులకు సైతం అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందిస్తూ.. డెస్క్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వెంటనే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు. జర్నలిస్టులందరికీ న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో డెస్క్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ (డీజేఎఫ్‌టీ) అడహక్ కమిటీ కన్వీనర్ కాంకూరి వెంకటేశ్వరరావు, కో-కన్వీనర్లు కేతిరెడ్డి అచ్చిరెడ్డి, వంశీ, శాబాద్ కరుణాకర్‌రెడ్డి, నాయకులు వెంకటప్పయ్య, వీరభద్రాచారి, బాలకృష్ణ, తదితరులున్నారు.



# అటవీ సంపద, వన్యప్రాణుల సంరక్షణ మనందరి భాధ్యత:జిల్లా కలెక్టర్





అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి అటవీ సంపద, వన్యప్రాణుల సంరక్షణ మనందరి భాధ్యత అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి అటవీ సంరక్షణ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అటవీ భూముల సంరక్షణ, ఆక్రమణల నివారణ, వన్యప్రాణుల రక్షణ, అటవీ ప్రాంతంలో మంటల నియంత్రణ, వివిధ అంశాలపై పై విస్తృతంగా చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ సంపద, వన్యప్రాణుల సంరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. RoFR ప్రాంతాలలో ఆక్రమణల విస్తరణను పూర్తిగా నిరోధించాలని, ఆక్రమణలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అటవీ ప్రాంతాల్లో అర్హత లేని వారికి సాగు భూములకు రైతు బంధు, రేషన్ వంటి ప్రభుత్వ ప్రయోజనాలను రద్దు చేయాలన్నారు. అటవీ నేరాల నియంత్రణ కోసం పోలీసు, అటవీ శాఖల అధికారులు సంయుక్తంగా జాయింట్ రైడ్లు, కార్డన్ సెర్చ్‌లు నిర్వహించాలని అన్నారు. వన్యప్రాణుల సమస్యలు, రహదారి భద్రత లో భాగంగా జిల్లాలోని రిజర్వ్ ఫారెస్ట్ గుండా వెళు న్న జాతీయ రహదారిపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో వన్యప్రాణులు మరణిస్తున్నందున వాహనాల వేగం తగ్గించేందుకు స్పీడ్ బ్రేకర్లు, రంబుల్ స్ట్రిప్స్, హెచ్చరిక బోర్డులు, సౌర బ్లింకర్లు ఏర్పాటు చేయాలని, రాత్రిపూట ట్రాఫిక్ నియంత్రణ అమలు చేయాలని అన్నారు. రిజిస్ట్రేషన్, నంబర్ ప్లేట్ లేని వాహనాల పట్ల కఠినంగా వ్యవహరించాలని, అవసరమైతే కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. అడవి మంటలు నివారణలో భాగంగా యువజన, స్వయం సహాయక సంఘాలు, గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అడవుల్లో మేకలు, గొర్రెల మేతను నిషేధించాలని వాటి కాపరులకు ప్రత్యామ్నాయ మార్గాలు సూచించాలని, చెట్ల నరికివేతను గుర్తించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, అదనపు ఎస్పీ సురేందర్ రావు, డిఆర్డీఓ రవీందర్, విద్యుత్ శాఖ ఎస్ఈ శేషారావు, ఏవో వర్ణ, అటవీ క్షేత్ర అధికారులు గులాబీ సింగ్, గణేష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న కలెక్టర్ రాజర్షి షా థలసేమియా బాలిక చికిత్సకు తనవంతు సాయం



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : జిల్లా కలెక్టర్ రాజార్షి షా మరోసారి తన మానవత్వం చాటుకున్నారు. అరుదైన వ్యాధితో బాధపడుతున్న బాలిక చికిత్సకు అవసరమైన ఆర్థిక సాయాన్ని తన సొంత ఖర్చుల నుంచి అందజేసి ఆ కుటుంబాన్ని ఆదుకున్నారు. ఇచ్చోడ మండలం ముక్రా (బి) గ్రామానికి చెందిన మోహితె శివాంగి (10 సంవత్సరాలు) అనే చిన్నారి థలసేమియా వ్యాధితో చిన్న వయసులో బోన్ మరో సర్జరీ ఉన్నందున, (చాల అరుదుగా వచ్చే వ్యాధి) ప్రస్తుతం బెంగళూరులో చికిత్స పొందుతున్నారు. ఆ చిన్నారికి త్వరలో అత్యవసరంగా ఆపరేషన్ చేయాల్సి ఉంది. ఈ విషయం, ఆపరేషన్‌కు అయ్యే ఖర్చుల గురించి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ రాజార్షి షా తక్షణమే స్పందించారు. చిన్నారి చికిత్స నిమిత్తం తన సొంత నిధుల నుంచి రూ. 50,000/- (యాభై వేల రూపాయలు) ఆర్థిక సాయాన్ని అందించాలని నిర్ణయించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో శివాంగి తాతయ్య, నానమ్మలను కలెక్టర్ ఆహ్వానించారు. వారిని పరామర్శించి, ఈ మొత్తాన్ని వారికి అందజేశారు. చిన్నారి త్వరగా కోలుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా, జిల్లా కలెక్టర్ చూపిన ఔదార్యం పట్ల శివాంగి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా, కలెక్టరేట్ పర్యవేక్షకులు శైలజ, తదితరులు పాల్గొన్నారు.

# తార్కిక జ్ఞానానికి గణితమే సోపానం

## టీఎల్ఎం ద్వారా సులభంగా అర్థం చేసుకోవచ్చు: కలెక్టర్ రాజర్షి షా

## హస్నాపూర్ జడ్పీ బడిలో గణిత మేళా.. ఆకట్టుకున్న విద్యార్థుల ఇంగ్లీష్ ముచ్చట్లు





అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి గణితం విద్యార్థుల్లో తార్కిక శక్తిని, ఆలోచనా దృక్పథాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం ఉట్నూర్ మండలం హస్నాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన గణిత బోధనాభ్యసన సామగ్రి (TLM) మేళాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గణిత ఉపాధ్యాయుడు అజయ్, విద్యార్థులు సంయుక్తంగా తయారు చేసిన గణిత నమూనాలను కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి పఠన సామర్థ్యాన్ని పరీక్షించారు. విద్యార్థులు చెప్పిన సమాధానాలతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలలోని కిచెన్ గార్డెన్‌ను పరిశీలించి, ఆవరణలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బోధనాభ్యసన సామగ్రి (TLM) వినియోగం వల్ల క్లిష్టమైన గణిత సూత్రాలు కూడా సులభంగా, ఆసక్తికరంగా అర్థమవుతాయన్నారు. విద్యార్థులు గణితాన్ని భయం లేకుండా ఆచరణాత్మకంగా నేర్చుకోవాలని సూచించారు. స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ రేటింగ్‌లో ఈ పాఠశాల రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం గర్వకారణమని, ఉపాధ్యాయ బృందాన్ని, విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలకు అవసరమైన తాగునీరు, గ్రంథాలయం, క్రీడా సామాగ్రి, గణిత ల్యాబ్, బెంచీలు వంటి మౌలిక వసతులను త్వరలోనే కల్పిస్తామని అన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు కలెక్టర్‌తో ఆంగ్లంలో సంభాషించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మీ బాల్యం ఎలా గడిచింది? కలెక్టర్ కావాలనే లక్ష్యం ఎందుకు ఎంచుకున్నారు? విద్యా విధానంలో ఎలాంటి మార్పులు అవసరం? అంటూ విద్యార్థులు అడిగిన ఆసక్తికరమైన ప్రశ్నలకు కలెక్టర్ చిరునవ్వుతో సమాధానాలిచ్చారు. విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని ఆయన మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాధవ్ విమల బాయి, ప్రధానోపాధ్యాయులు తిరుపతి, గణిత ఉపాధ్యాయులు అజయ్, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్ద చెరువు కాలువ పూడిక తీత పనులు ప్రారంభం.....

## సొంత నిధులతో కాలువ పూడిక తీతా పనులను ప్రారంభించిన సర్పంచ్ వసంత లస్మయ్య

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి డిసెంబర్ 27 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని గొల్లమడ గ్రామంలో గల పెద్ద చెరువు కాలువ గత కొన్ని సంవత్సరాల నుండి పూర్తిగా పూడుకపోవడంతో పంట పొలాల్లోకి నీళ్లు వెళ్లకపోవడంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు ఇది గమనించిన నూతనంగా ఎన్నికైన గొల్లమడ సర్పంచ్ వసంత లస్మయ తన సొంత నిధులతో పూడిక తీత పనులను ప్రారంభించడంతో గొల్లమడ రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు సర్పంచ్ గా ఎన్నికైన వెంటనే రైతుల సమస్యలపై తన సొంత నిధులతో పనులు చేయిస్తూ ఉండడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాకిడి నవీన్, సలీం, మహేందర్ రైతులు పాల్గొన్నారు



గోల్లమాడ పెద్ద చెరువు కాలువ పూడికతీత పనులను ప్రారంభించిన సర్పంచ్ వసంత లస్మయ్య

# జర్నలిస్ట్ ల ఇండ్ల స్థలాలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం: ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

## పాత్రికేయుల రిలే నిరాహార దీక్షకు ఏలేటి సంఘీభావం.





జర్నలిస్టుల నిరాహార దీక్షకు సంఘీభావం తెలుపుతూ మాట్లాడుతున్న బిజెఎల్పి నేత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి,

నిర్మల్ జిల్లా డిసెంబర్ 26 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట జర్నలిస్టులు నిర్వహిస్తున్న నిరాహార దీక్షకు సంఘీభావం తెలుపుతూ బిజెఎల్పి నేత ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, మాట్లాడుతూ అర్హులైన పాత్రికేయులకు ఇళ్ల స్థలాల కేటాయింపు విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వస్తానని, అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట నిర్మల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు శుక్రవారం సంఘీభావం తెలిపారు. పాత్రికేయులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేస్తామని చెప్పిన ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని అన్నారు. నిర్మల్ లో వందల ఎకరాల ప్రభుత్వ భూమిని ఢీ1 పట్టాల పేరుతో అన్యాక్రాంతం చేశారని దీనిపై పోరాటం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి తో మాట్లాడి ఇళ్ల స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. లేదంటే రాబోయే భారతీయ జనతా పార్టీ ప్రభుత్వంలో పాత్రికేయులకు అండగా నిలిచి వారి న్యాయమైన డిమాండ్ లను నెరవేర్చే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మ రాజు, ముత్యం రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్ (చందు), పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, జిల్లా %దీజీవీ% అధ్యక్షులు ఒడిసెల అర్జున్, మాజీ కౌన్సిలర్లు భూపతి రెడ్డి, నరేందర్, నవీన్, పట్టణ నాయకులు అల్లం భాస్కర్, జుట్టు దినేష్ , భరత్, విజయ్, బంటి, తో పాటు నిర్మల్ జిల్లా జర్నలిస్ట్ లు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు బట్టలు పంపిణీ

## అదిలాబాద్ జిల్లా అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఇప్ప ముత్యం రెడ్డి, కుమారుడు పుట్టినరోజు సందర్భంగా కడు నిరుపేదలకు బట్టలను పంపిణీ చేయడం జరిగింది



నిజాంబాద్ జిల్లా నందిపేట్, డిసెంబర్ 27 అమృత్ తెలంగాణ దాత ఇప్ప అఖిల్ రెడ్డి, పుట్టిన రోజు సందర్భంగా వికలాంగులు,యాచకులు 22 మందికి దుస్తుల దానంలి నిర్మల్ జిల్లాకు చెందిన అదిలాబాద్ జిల్లా అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఇప్ప ముత్యం రెడ్డి, కుమారుడు ఇప్ప అఖిల్ రెడ్డి పుట్టినరోజులి సందర్భంగా వారి ఆర్థిక సహాయం నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండల కేంద్రంలో చుట్టుపక్కల వివిధ ప్రాంతాలలో గల నిరుపేదలకు, యాచకులు, రెండు కాళ్ళు లేని ఒక నిరుపేద వికలాంగ కుటుంభానికి దాదాపు 22 మందికి దుస్తుల పంపిణీ చేయడంలి జరిగింది



కడు నిరుపేదలకు వికలాంగులకు బట్టలు పంపిణీ చేస్తున్న అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ ఆంజనేయులు

# గట్టుప్పల్ -పుట్టపాక రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి

చండూరు :అమృత్ తెలంగాణ: గట్టుప్పల్ నుంచి పుట్టపాక గ్రామం వరకు రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని జడ్పిటిసి మాజీ సభ్యుడు కర్నాటి వెంకటేశం పేర్కొన్నారు. శనివారం గట్టుప్పల్ లో విలేకరులతో మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రెండు సంవత్సరాల క్రితం మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సహకారంతో కోటి నాలుగు లక్షల రూపాయలు (1.4కోట్లు) పంచాయతీరాజ్ నిధుల నుంచి మంజూరయ్యాయి అన్నారు. గట్టుప్పల్ నుంచి పుట్టపాక, తెరట్పల్లి నుంచి నామపురం, కొండాపురం నుంచి కొంపెల్లి రోడ్లకు ఒకే ప్యాకేజీలో శశాంక్ కు కాంట్రాక్టు ఇచ్చారు అని తెలిపారు. కానీ గట్టుపల్ %-% పుట్టపాక రోడ్డును పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు అన్నారు. ఈ రోడ్డును ఆర్అండ్ బీ కి మార్చే ప్రయత్నం చేస్తున్నారని గత కొన్ని నెలలుగా ఊహగానాలు వస్తున్నాయే తప్ప మార్చే ప్రయత్నం చేయడం లేదని విమర్శించారు. స్థానిక నాయకులు చొరవ తీసుకొని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, రోడ్డు పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి కూతురి మృతి పట్ల సంతాపం ప్రకటించిన ఎమ్మెల్యే......

## రేపటి సర్పంచ్ ల సన్మాన కార్యక్రమం వాయిదా .......

నిర్మల్ జిల్లా బైంసా డిసెంబర్ 27 అమృత్ తెలంగాణ ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, కూతురు సులోచన, అనారోగ్యం బారిన పడి మృతి చెందడం తో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్, సంతాపన్ని వ్యక్తం చేశారు.. చిన్న వయస్సు లో మృతి చెందడం బాధాకరం అని ఆ కుటుంబానికి దేవుడు మనో ధైర్యాన్ని ప్రశాదించాలని ఆకాంక్షిచారు.. రేపు అనసూయ పవార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్. ఎస్. జిన్నింగ్ ఇండస్ట్రీ లో నిర్వహించే సర్పంచ్ , ఉప సర్పంచ్, వార్డ్ మెంబెర్ ల సన్మానకార్యక్రమన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.



మజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి, కూతురు అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరం ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్

# ఘనంగా 'సాక్షర' దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి : ఆదిలాబాద్ జిల్లా పత్రికా రంగంలో తనదైన ప్రత్యేక ముద్ర వేసిన 'సాక్షర' దినపత్రిక నూతన సంవత్సర (2026) క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా కేంద్రంలో శనివారం అత్యంత వైభవంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరామ్ జాదవ్ హాజరై, సాక్షర పత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బలరామ్ జాదవ్ మాట్లాడుతూ.. గత 15 సంవత్సరాలుగా ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనప్పటికీ, మొక్కవోని దీక్షతో జిల్లాలో సాక్షర పత్రికను అగ్రగామిగా నిలిపిన ఎడిటర్ ఎలుగు లింగన్నను ప్రత్యేకంగా అభినందించారు. నిరంతర శ్రమతో, వృత్తి పట్ల నిబద్ధతతో జర్నలిజంలో ఆయన తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. ఎడిటర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఫిరోజ్ ఖాన్ మాట్లాడుతూ.. నేటి డిజిటల్ యుగంలో పత్రికను అటు డిజిటల్ రూపంలో, ఇటు ప్రింట్ రూపంలో విజయవంతంగా నడపడం లింగన్న సాహసమేనని ప్రశంసించారు. లింగన్న వార్తా శైలి ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా నిలుస్తోందని, ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందరికంటే ముందుగా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో 'సాక్షర' ముందుండటం సంతోషదాయకమని పేర్కొన్నారు. సాక్షర ఎడిటర్ ఎలుగు లింగన్న మాట్లాడుతూ.. "గత దశాబ్దన్నర కాలంగా ఎన్ని సవాళ్లు ఎదురైనా, అక్షరాన్ని ఆయుధంగా మలుచుకుని సామాన్యుడి గొంతుకగా నిలవడమే లక్ష్యంగా పనిచేస్తున్నాను. విలువల కోసం రాజీపడకుండా, నిరంతర శ్రమ మరియు పట్టుదలతో జర్నలిజం రంగంలో సాక్షర పత్రికను జిల్లాలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నాను" అని తన మనోగతాన్ని చాటారు. హాజరైన ప్రముఖులు..ఈ కార్యక్రమంలో జిల్లా ఎడిటర్లు సందేశ్ భార్వాజ్, కదం నరేష్, వివిధ పత్రికల రాష్ట్ర నెట్‌వర్క్ ఇంచార్జ్‌లు, ఎలుగు ప్రేమేందర్, దుర్గే కాంతారావు, ఆదిలాబాద్ జిల్లా డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ సిడం వామనరావు, మైనారిటీ నాయకులు ఖిజార్ పాషా, ప్రముఖ కాంట్రాక్టర్ ఎం. ప్రతాప్, బొన్ల మహేందర్, రామారావు తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు వివిధ జర్నలిస్ట్ సంఘాల నాయకులు, వివిధ పత్రికల విలేకరులు మరియు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# కరీంనగర్ జిల్లా కేంద్ర కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సర్పంచుల సన్మాన కార్యక్రమం.

## పాల్గొన్న పలువురు మంత్రులు,మాజీ మంత్రి జీవన్ రెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి





కరీంనగర్ అమృత్ తెలంగాణ డిసెంబర్ 27:జిల్లా కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సర్పంచుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ , మాజీ మంత్రి జీవన్ రెడ్డి , ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాజీ ఎమ్మెల్యేలు , మాజీ ఎమ్మెల్సీలు,వివిధ హెూదాలో ఉన్న ప్రజా ప్రతినిధులు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ సర్పంచులు అనేది స్వయం ప్రతిపత్తి ప్రభుత్వం అనేది వారి దయ దక్షన్యాల పై ఆధారపడకుండా అభివృద్ధిలో చట్టసభకు ఎంపికైన ప్రజాప్రతినిధుల ప్రోత్సాహం అవసరం కానీ ఆనాడు రాజీవ్ గాంధీ 73 వ రాజ్యాంగ సవరణ చేపట్టి 73వ రాజ్యాంగ సవరణ ద్వారా గ్రామ పంచాయతీలకు ఎన్నికల నిర్వహిస్తే సరిపోదు నిధులు కూడా కేటాయింపు చేయాలి అని గ్రామపంచాయతీలకు నిధులు వచ్చే విదంగా రూపకల్పన చేశారు అన్నారు గ్రామీణ ప్రాంతంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలు, డంపింగ్ యార్డులు నిధులు ఉపాధి హామీ పథకం ఆధారం అయ్యాయి.గ్రామీణ నిరుపేదలకు వరంగా మారిన ఉపాధి హామీ పథకం పేరు మార్చడం సరి కాదు.కేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధుల కేటాయింపు నిబంధనలతో ఉపాధి హామీ పథకం లక్ష్యం నీరుగారుతుంది.కేంద్ర ప్రభుత్వం మహాత్మ గాంధీ పేరు మార్చి శ్రీరాముడు ప్రజలందరికీ ఆరాధ్య దైవం.. ఆదర్శమూర్తి.శ్రీరాముడి పేరును రాజకీయాలకు మూడివేయడం సరి కాదు.మహాత్మ గాంధీ చివరి శ్వాసలో కూడా హే రామ్ అన్నారని గుర్తు చేశారు. కలియుగంలో శ్రీరాముడి భక్తుడు అయిన మహాత్మ గాంధీ పేరును తొలగించడం ఏమిటి గ్రామంలో ప్రధానంగా చేయవలసిన పనులు మురికి కాలువలు శుభ్రపరచడం నీటి సమస్య తీర్చడం విద్యుత్ దీపాలను సమకూర్చడం నూతన పాలకవర్గం ముఖ్యంగా వీటిపై దృష్టి పెట్టాలి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల అవసరాలు తీర్చాలని అన్నారు ప్రభుత్వానికి పేరు వచ్చేది కూడా సర్పంచుల తోనే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు రాబోయే సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని మళ్ళీ అధికారంలోకి తీసుకువచ్చే దిశగా సర్పంచులు ముందుకు వెళ్ళాలి అని అన్నారు

# సమ్మక్క - సారక్క ఆశీర్వాదం బోథ్ నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి : ఆడే గజేందర్











అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ బోథ్ నియోజకవర్గంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక సర్పంచ్ స్థానాలు కైవసం చేసుకోవడంపై బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ సమ్మక్క - సారక్కలకు మొక్కు తీర్చుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బోథ్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీకి ఈ ఘన విజయం దక్కిందన్నారు. ముఖ్యంగా నియోజకవర్గ కేంద్రంగా ఉన్న బోథ్ మేజర్ గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉమ్మడి జిల్లాలోనే అత్యధిక మెజారిటీతో విజయం సాధించడం ఆనందకరమన్నారు సమ్మక్క - సారక్క దేవతల ఆశీస్సులతో బోథ్ నియోజకవర్గం నిరంతరం అభివృద్ధి చెందాలని, ప్రజలకు మరింత సేవ చేయడానికి పార్టీ కట్టుబడి ఉందని ఆడే గజేందర్ పేర్కొన్నారు. ఈ విజయం పార్టీ కార్యకర్తల కష్టానికి, ప్రజల నమ్మకానికి నిదర్శనమని అన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు అండగా ఉండి, నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

# అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీమంత్రి. జోగు రామన్న



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో మాజీ మంత్రి జోగు రామన్న గారు పాల్గొన్నారు. రవీంద్ర నగర్ అయ్యప్ప సన్నిధానం తో పాటు, బెల్లూరి అయ్యప్ప సన్నిధానంలో జోగు రామన్న గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఐయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో జోగు రామన్న గారు అయ్యప్ప భక్తులతో కలిసి ఆటపాటలకు చప్పట్లు కొడుతూ తన్మెంతమయ్యారు. ఆలయ నిర్వాహకులు చేస్తున్న కృషికి అభినందనలు తెలిపారు. ఎంతో కఠిన నియమాలతో నిర్వహించే ఐయ్యప్ప దీక్ష మాల ధారణ స్వాములు ఆధ్యాత్మిక మార్గాన్ని పెంపొందిస్తూ మరింత స్ఫూర్తి ప్రేరణను పెంపొందించడం అభినందనీయం అన్నారు.

# దయచేసి ఆర్థిక సహాయం చేయండి.



అమృత్ తెలంగాణ మెట్ పల్లి డిసెంబర్ 27: మెట్ పల్లి పట్టణానికి చెందిన జవ్వాజి ప్రభాకర్ s/o మొండయ్య r/o మెట్ పల్లి నా భర్త కు యాక్సిడెంట్ జరిగింది కరీంనగర్ లో ని చల్మెడ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఆపరేషన్ కోసం పది లక్షల రూపాయలు వరకు ఖర్చు అవుతుందని చెప్పారు. దయచేసి దాతలు సహకరించి ఆర్థిక సహాయం అందించాలని కుటుంబ సభ్యులు కోరుకుంటున్నారుపోన్ పే నెంబర్ 963889497.

# హామీలను నెరవేరుస్తున్న చిల్పకుంట్ల సీపీఐ(ఎం) సర్పంచ్



నూతనకల్ :అమృత్ తెలంగాణ: ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచిగా పోటీ చేసి సందర్భంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో భాగంగా శనివారం మండల కేంద్ర మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామ సర్పంచ్ అంజపెల్లి నరసమ్మ కట్టు కాలువలో ఉన్న కంపచట్ల తొలగింపు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తాను గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తానన్న హామీలో భాగంగా గ్రామంలో ఉన్న ప్రధాన కాలువ అయినా కట్టు కాలువకు ఇరువైపులా ఉన్న కంపచట్లను జెసిపి సహాయంతో తన సొంత ఖర్చులతో తొలగిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామం నుండి మండల కేంద్రం వరకు పూర్తిగా గుంతలమయమైన రోడ్డుకు డోజర్ సహాయంతో సమానంగా చేసి గుంటలు ఉన్న ప్రదేశంలో తాత్కాలిక మరమ్మత్తుగా కంకర డస్టును పోయిస్తున్నట్లు తెలిపారు. ఇదే కాకుండా తాను ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చి గ్రామ అభివృద్ధికి తోడ్పడతానని అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సీపీఐ(ఎం) బలపరిచిన అభ్యర్థిగా అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో వారి సమన్వయంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సామ సురేందర్ రెడ్డి వార్డు సభ్యులు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం , మండల కమిటీ సభ్యులు అంజపెల్లి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడుగా పెద్దొడ్డి రామకృష్ణ



మల్దకల్ : అమృత్ తెలంగాణ: మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన 13 మంది సర్పంచుల సమావేశంలో సర్పంచ్ల సంఘం అధ్యక్షునిగా పెద్దొడ్డి రామకృష్ణ ఉపాధ్యక్షుడిగా పి. వినోద్ కుమార్ ఎన్నిక కావడం జరిగింది. ఈ సర్పంచుల సమావేశానికి పెద్దొడ్డి సర్పంచ్, మంగంపేట సర్పంచ్, పెద్దపల్లి సర్పంచ్, పానంపల్లిసర్పంచ్, సద్దలోనిపల్లి సర్పంచ్, మద్దెలబండ సర్పంచ్, విఠలాపురం సర్పంచ్, మల్లెం దొడ్డి సర్పంచ్, ఎల్కూరు సర్పంచ్, పాల్వాయి సర్పంచ్, మల్దకల్ సర్పంచ్, నేతి వానిపల్లి సర్పంచ్, అడిరాల్ చెరువు సర్పంచ్ , పాల్గొనడం జరిగింది.

# ఆదివాసులు చదువుపై దృష్టి సారించాలి - మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రహిబిషన్ అండ్ ఎక్సైజ్, టూరిజం, కల్చర్, ఆర్కియాలజీ శాఖామాత్యులు.

- పోలీసు మీకోసం లో భాగంగా 1000 దుప్పట్లను ఆదివాసీలకు అందజేత.
- యువత క్రీడారంగంలో అభివృద్ధి చెందాలని 50 వాలీబాల్ కిట్స్ అందజేత.
- అన్ని రకాల అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ.
- టూరిజం శాఖ తరపున 30 బస్సులలో హైదరాబాద్ కు ఆదివాసీలకు విహారయాత్ర హామీ.
- అగర్వాల్ సేవా ట్రస్ట్ ద్వారా సమకూరిన 1000 దుప్పట్లు.
- గంజాయి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచన.
- చలికాలం తీవ్రతను దృష్టిలో ఉంచుకొని గ్రామీణ ఆదివాసి ప్రజలకు దుప్పట్లను అందజేసిన ప్రముఖులు.
- ఆదివాసీల అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందజేస్తారని ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు తెలియజేశారు.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి శనివారం స్థానిక ఉట్నూరు మండలం కుమ్మరి కుంట గ్రామంలో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు పాల్గొన్నారు. మొదటగా గ్రామ ప్రజలు ఆదివాసి సాంస్కృతి, సంప్రదాయాల తో డప్పు వాయిద్యాల నడుమ ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ లకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు మాట్లాడుతూ చదువుపై దృష్టి సారించాలని, వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ అక్షర జ్ఞానాన్ని సంపాదించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించి రాయడం నేర్చుకోవాలని, సంవత్సరంలోపు సంతకాన్ని నేర్చుకోవాలని తనకి తగ్గ పుస్తకాలు పెన్నులు సామాగ్రిని ఉచితంగా అందజేస్తానని తెలిపారు. అదేవిధంగా టూరిజం శాఖ తరపున ఆదివాసీలు ప్రతి ఒక్కరికి 30 బస్సులలో హైదరాబాద్ విహారయాత్రకు తీసుకువెళ్తానని, ఆధునిక సమాజం అభివృద్ధి చెందిన వారి స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు ఎదగాలని ఆకాంక్షించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు హైదరాబాదులోని ప్రముఖ స్థలాలను, విమానాశ్రయాన్ని ఆదివాసీలను విహారయాత్రకు తీసుకువెళ్తానని అన్నారు. అదేవిధంగా 50 లక్షలతో ఆదివాసి అభివృద్ధికి దుప్పట్లకు, స్పోర్ట్స్ కిట్స్, ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలకు సంబంధించిన దుస్తులను కొనుగోలు చేయడానికి అందజేస్తానని హామీ ఇచ్చారు. ఆదివాసి గిరిజనుల ఇల్లు లేని గ్రామాల ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు, గ్రామీణ ప్రాంతాలకు రోడ్డు సౌకర్యం, పూర్తిస్థాయిలో కరెంటు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారుస్థానిక ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ మాట్లాడుతూ అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు అందజేస్తానని, భూ సమస్యలను ఫారెస్ట్ అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తామని, రోడ్డు సౌకర్యం ప్రతి గ్రామానికి అందజేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ సంస్కృతికి సంప్రదాయాలను కొనసాగిస్తూ అభివృద్ధిని సాధించాలని, మూఢనమ్మకాలను విశ్వసించవద్దని,

ఎలాంటి వైద్య సహాయానికైనా ప్రభుత్వ ప్రైవేటు వైద్యులను సంప్రదించాలని తెలిపారు. గంజాయి, మాదకద్రవ్యాల బారిన పడకుండా ఉండాలని, గంజాయి లాంటి వాటిని పండించడం, వ్యాపారం చేయడం, సేవించడం, అమ్మకం లాంటివి చట్ట వ్యతిరేక పనులని వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుప్పట్లను గత ఏడు సంవత్సరాలుగా అందజేస్తున్న అగ్రవాల్ ట్రస్ట్ సభ్యులు రాజేష్ అగర్వాల్,మహావీర్, దినేష్ గుప్తా,గోపాల్ అగర్వాల్, ఉదయ్ రాజ్, గౌరవ్ అగర్వాల్, నాయకులు తదితరులు, సభ్యులు పాల్గొన్నారు.

# దైవభక్తితో మానసిక ప్రశాంతత



కట్టంగూర్ :అమృత్ తెలంగాణ: ప్రతి ఒక్కరిలో దైవభక్తి కలిగి ఉన్నప్పుడే మానసిక ప్రశాంతత లభిస్తుందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీసాయిమణికంఠ దేవాలయంలో అయ్యప్ప స్వామి 16వ మండల మహా పడి పూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని అయ్యప్పస్వామికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు. అయ్యప్ప మండల మహా పడి అనేది భక్తుల అంతర్గత శుద్ధికి, ఆధ్యాత్మిక ఉన్నతికి తోడ్పడే ఒక ముఖ్యమైన కార్యక్రమం అన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, మాజీ జడ్పీటీసీ తరాల బలరాములు,

కట్టంగూర్, పామనుగుండ్ల, మల్లారం సర్పంచ్ లు ముక్కాముల శ్యామల శేఖర్, వడ్డె మాధవిసైదిరెడ్డి, పెద్ది నాగమణిమల్లేష్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పొగుల నర్సింహ్మా, నాయకులు పెద్ది బాలనర్సయ్య. అంతటి శ్రీను, ఎకుల సైదులు, ఆలయ పూజారి కొటారు సత్యనారాయణ శర్మ, అయ్యప్ప మాలదారులు గురుస్వామి, గాదగోని వెంకన్న, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

# తొలి హామీని నెరవేర్చిన సర్పంచ్ వెంకటరెడ్డి



భువనగిరి :అమృత్ తెలంగాణ: భువనగిరి మండల పరిధిలోని బిఎన్ తిమ్మాపురం సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి ఎన్నికల సందర్భంగా గ్రామంలోని కోతులను పట్టిస్తానని తొలి హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం కోతులను పట్టే వారి సహాయంతో శనివారం ఆ హామీని నెరవేర్చానని సగర్వంగా గ్రామస్థులకు తెలిపారు. కోతులు పంట పొలాలను, నివాస గృహాలలో ఉండే వస్తువులను నాశనం చేస్తున్నాయని తెలిసి, నా సొంత నిధులతో కోతులను పట్టించి ఈ సమస్యకు పరిష్కారం చూపానని అన్నారు. ఈ సందర్భంగా కోతులు పట్టే వారితో మాట్లాడుతూ మా గ్రామంలో ఒక్క కోతి లేకుండా అన్ని కోతులను సాధ్యమైనంత తొందరలో పట్టేసి సుమారు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న అడవిలో విడిచిపెట్టాలని కోరారు. తొందరలో మన గ్రామంలో కోతుల సమస్య నుండి ఉపశమనం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉడుత శారదా ఆంజనేయులు యాదవ్, మాజీ ఉపసర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి,వార్డు సభ్యులు దొంకేన పాండురంగం,జిన్న నర్సింహ,పిన్నం సత్తయ్య హంసమ్మ,పిన్నం పాండు కవిత,తోటకురి పాండు,మాజీ వార్డు సభ్యులు వి పరమేష్,మాజీ కోఅప్షన్ మెంబర్ డి అశోక్, బి ఆర్ ఎస్ యూత్ అధ్యక్షులు బాబా, మాజీ స్కూల్ చైర్మన్ మహేందర్, మహిపాల్, రాము, అనిల్,జిన్న శ్రీను, కిష్టయ్య, అశోక్,బిచ్చుల మహేష్, మల్లేష్, మహేష్, మునీర్,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆ హీరో అంటే అమ్మడికి అంత క్రష్.. ఓపెన్ గా చెప్పేసింది



ఒకే ఒక్క పాట.. అందులోని ఒకే ఒక్క ఎక్స్ ప్రెషన్ తో ఇంటర్నెట్ ను షేక్ చేయటమే కాదు.. అశేష భారతానికి సుపరిచితం కావటమే కాదు.. దాదాపు ప్రతిఒక్క వాట్సాప్ గ్రూపుల్లో షేర్ అయిన సంచలన హీరోయిన్ ప్రియా ప్రకాష్ వారియర్. గతంలో మీ అభిమాన నటుడు ఎవరు? అన్న ప్రశ్నను వేస్తే.. సమాధానం చెప్పేందుకు చాలా ఇబ్బంది పడేవారు. ఆచితూచి అన్నట్లు సమాధానం చెప్పేవారు. ఇప్పుడు సీన్ మారింది. మీకు ఇష్టమైన హీరో ఎవరంటే.. తడుముకోకుండా సమాధానం చెప్పేయటమే కాదు.. కొందరు హీరోయిన్లు అయితే ఏకంగా తాము ఇష్టపడే హీరోల పేరు.. క్రష్ ఉన్న హీరో పేరును కూడా చెప్పేస్తున్నారు. తాజాగా అలాంటి పనే చేశారు సంచలన హీరోయిన్ ప్రియా ప్రకాష్ వారియర్. ఒరు ఆధార్ లవ్ అనే మూవీతో పాపులర్ అయిన ఆమె.. మలయాళం.. తెలుగుతో పాటు హిందీ మూవీలు కూడా చేశారు. తాజాగా ఆమె చూపు కోలీవుడ్ మీదకు మళ్లినట్లుగా చెబుతున్నారు. ఇటీవల కాలంలో హీరో ధనుష్ కు సంబంధించిన విషయాల్ని తన ఇన్ స్టా లో షేర్ చేస్తూ.. అందరి అటెన్షన్ ను డ్రా చేస్తోంది. తాజాగా ఒక విలేకరి అడిని ప్రశ్నకు ఆమె సమాధానం ఇవ్వటమే కాదు.. తన ఇన్ స్టాలో ధనుష్ కు సంబంధించిన పోస్టులు ఎందుకు పెడుతున్న విషయానికి జస్టిఫికేషన్ ఇచ్చేలా బదులు ఇవ్వటం గమనార్హం.

# ఆ భయంతోనే ఇంట్లో వెంటనే చెప్పలేదు



టాలీవుడ్ ఇండస్ట్రీలో హీరోయిన్ల కొరత చాలా ఎక్కువగా ఉంది. అందులోనూ తెలుగమ్మాయిల కొరత అయితే ఇంకా ఎక్కువగా ఉంది టాలీవుడ్ ఇండస్ట్రీలో హీరోయిన్ల కొరత చాలా ఎక్కువగా ఉంది. అందులోనూ తెలుగమ్మాయిల కొరత అయితే ఇంకా ఎక్కువగా ఉంది.కెరీర్ ఆరంభంలో షార్ట్ ఫిల్మ్ లో నటించిన ప్రియాంక జవాల్కర్ తర్వాత సినీ ఇండస్ట్రీలోకి వచ్చి మెల్లిగా హీరోయిన్ గా మారింది. విజయ్ దేవరకొండ హీరోగా నటించిన ట్యాక్సీ వాలా సినిమాతో ప్రియాంక హీరోయిన్ గా మారిన విషయం తెలిసిందే.ఆ తర్వాత కిరణ్ అబ్బవరంహీరోగా వచ్చిన కల్యాణ మండపంతో మరో హిట్ ను అందుకున్న ప్రియాంక రీసెంట్ గానే మ్యాడ్ స్క్వేర్ సినిమాలో ఓ కీలక పాత్ర చేసింది. మ్యాడ్ స్క్వేర్ సక్సెస్ అయినందుకు తన ఆనందాన్ని షేర్ చేసుకుంటూ మీడియాతో మాట్లాడిన ప్రియాంక తను చేసిన మొదటి సినిమా గురించి పలు ఇంట్రెస్టింగ్ విషయాలను వెల్లడించింది. చదువు అయిపోయిన తర్వాత నుంచే ప్రియాంక షార్ట్ ఫిల్మ్స్ చేస్తూ ఏదైనా సినిమా ఛాన్స్ వస్తుందేమోనని ట్రై చేస్తూనే ఉంది. ఇంట్లో వాళ్లకు ఆ విషయం తెలిసి కూడా తనకు నచ్చింది చేసుకుంటుందిలే అని ఏమనకుండా వదిలేశారు.

# బాప్ రే.. బీచ్ ని మరిగించిన నోరా వైరస్



డ్యాన్సింగ్ క్వీన్ నోరా ఫతేహి గురించి పరిచయం అవసరం లేదు. సోషల్ మీడియాలో ఇతర నాయికలతో పోలిస్తే చాలా స్పీడ్ గా ఉంటుంది. తరచుగా తన అందమైన ఫోటోలు వీడియోలతో నెటిజనులకు కావాల్సిన ట్రీటిస్తూనే ఉంది. ఇటీవల నోరా తన ఇన్ స్టాగ్రామ్ హ్యాండిల్ లో తన డ్యాన్స్ వీడియోను షేర్ చేసింది. ఈ వీడియోలో నోరా ఒక బీచ్ లో తన గై గ్యాంగ్ తో కలిసి హీటెక్కించే బీట్ కి డ్యాన్స్ చేస్తూ కనిపించింది. మనోహరి ఎప్పటిలాగే అందంగా కనిపించింది. నోరా ఫతేహి చిస్ బ్రౌన్ లేటెస్ట్ సాంగ్ 'కాల్ మి ఎవ్రీ డే ఇన్ మారిషస్..' కి డ్యాన్స్ చేస్తున్న వీడియోను పోస్ట్ చేసింది. ఆమె స్నేహితులు రజిత్ దేవ్ – మేకప్ ఆర్టిస్ట్ మార్స్ పెడ్రోజో కూడా చేరారు. నోరా బీచ్ లోని ట్రాక్ కోసం తన సాధారణ శైలిలో డ్యాన్స్ చేస్తూ కనిపిస్తుంది. ఆకట్టుకునే ఈ డ్యాన్స్ వీడియోకి 'వైబింగ్ ప్రతిరోజూ కాల్ చేయండి'అని క్యాప్షన్ ని ఇచ్చింది.. వీడియోలో నోరా పింక్ బీచ్ బ్రా– డెనిమ్ మినీ షార్ట్లను ధరించి కనిపించింది. తన పోస్ట్ ను సోషల్ మీడియాలో షేర్ చేయగానే చాలా మంది గుండె –ఫైర్ ఎమోజీలను షేర్ చేసారు. అందాల నోరా డ్యాన్స్ స్కిల్స్ గురించి పరిచయం అవసరం లేదు. ఆమె ఎక్కడైనా డ్రమ్స్ రోల్ విన్నా.. పాప్ బీట్ విన్నా వెంటనే నాగిని నృత్యంతో వెస్ట్రన్ స్టైల్ డ్యాన్స్ లతో కట్టి పడేస్తుంది. బీచ్ లో నోరా ఫతేహి డ్యాన్సులకు వీక్షకులు కూడా జాయినయ్యేంత స్ఫూర్తిని నింపిందని చెప్పాలి. ఇంతకీ ఇది ఏ బీచ్ అంటే? థాయ్లాండ్ లోని ఉష్ణమండల బీచ్ ఇది నోరా ఎల్లప్పుడూ బీచ్ గాలిలో డ్యాన్స్ చేయడాన్ని చాలా సీరియస్గా తీసుకుంటుందని మనకు తెలుసు. గత సంవత్సరం నోరా ఫతేహి 'వన్ డ్యాన్స్' ఛాలెంజ్ని స్వీకరించినప్పుడు ఇంటర్నెట్ లో యువతరం తమవైన డ్యాన్స్ కదలికలతో విపరీతంగా స్పందించారు. కానీ ఇప్పుడు అందరూ పింక్ బ్యాండో బికినీ– షార్ట్ లలో నోరాతో పోటీపడాలనుకోవడం ఖాయం. డెనిమ్ షార్ట్– పింక్ బ్యాండ్యూ బికినీ సెట్ లో నోరా చాలా స్పెషల్ గా ఉందని అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ బ్యూటీ ప్రస్తుతం డ్యాన్స్ రియాలిటీ షోల జడ్జిగా .. ఐటమ్ భామగా భారీగానే ఆర్జిస్తోంది. విదేశీ ఈవెంట్లు... ఫ్యాషన్ ఈవెంట్లు ...ఇతర ప్రకటనల ద్వారాను ఆదాయాన్ని గణనీయంగా పెంచుకుంది.




# ఓపెన్ బాత్ రూంలోని బాత్ టబ్ లో ముద్దుగుమ్మ అందాల విన్యాసాలు



విశ్వక్సేన్ హీరోగా నటించిన అశోక వనంలో అర్జున కళ్యాణం సినిమాలో హీరోయిన్ గా నటించిన రుక్సార్ ధిల్లాన్ మంచి గుర్తింపును దక్కించుకున్న విషయం తెలిసిందే. ఈ అమ్మడు మొదటి సినిమాతోనే నటిగా పాపులారిటీని సొంతం చేసుకున్నప్పటికీ ఆశించిన స్థాయిలో ఆఫర్స్ దక్కించుకోలేక పోతుంది. దాంతో సోషల్ మీడియాలో సాధ్యమైనంత వరకు ఎక్కువ శాతం మంది దృష్టిని ఆకర్షించాలి అనుకుందో ఏమో కానీ ఇలా అందాల ఆరబోతకు సిద్ధమయింది. గత కొన్నాళ్లుగా ఈ అమ్మడు ఇంస్టాగ్రామ్ లో రెగ్యులర్ గా ఇలాంటి హాట్ ఫోటో షూట్స్ ని ఇస్తుంది. తాజాగా ఓపెన్ బాత్రూంలో బాత్ టబ్ లో పడుకొని బికినీతో ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. బాత్ టబ్ లో ఉండి ఫోటోలకు ఫోజు ఇవ్వడం అంటే మామూలు విషయం కాదు.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com